

# నవభూమి
## నల్లగొండ
అనుబంధం

05 డిసెంబర్,2024 గురువారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


7న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో విద్యుదుత్పత్తి సిఎం

# ప్రారంభిస్తారు

◆ సిఎం పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ వెల్లడి



**మిర్యాలగూడ నవభూమి డిసెంబర్ 4:–** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో రెండు యూనిట్‌లో విద్యుదుత్పత్తిని ఈ నెల 7న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు.సీఎం పర్యటన నేపథ్యంలో పవర్ ప్లాంట్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తో కలిసి బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను పూర్తి చేసి 4వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసి గ్రిడ్డు కు అనుసంధానం చేస్తారని చెప్పారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని పవర్ స్టేషన్ యూనిట్ 2లో అవుతున్న విద్యుత్ ఉత్పత్తిని జాతికి అంకితం చేసే కార్యక్రమం సీఎం చేతుల మీదుగా జరగనుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ స్టేషన్ ను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చొరవతోనే వైటీపిఎస్ నిర్మాణ పనులు వేగంగా జరిగాయన్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నదని, భవిష్యత్తులో విద్యుత్ కోతలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో స్థానిక అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

2

గ్రూపు- 4 ఉద్యోగ నియామక పత్రాలు అందుకునేందుకు

# పెద్దపల్లికి యువత

◆ పచ్చజెండా ఊపి పంపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 4:–**జిల్లా పెద్దపల్లి కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకునేందు మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన యువత మిర్యాలగూడ ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియం నుంచి బయలుదేరిన గ్రూప్ 4 కు ఎంపికైన అభ్యర్థులకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పచ్చ జెండా ఊపి బయలు దేరే వాహనాన్ని బుధవారం ఉదయం ప్రారంభించారు. అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిన సంవత్సరం లోనే వేల ఉద్యోగ అవకాశాలు కలిపించి నిరుద్యోగులకు అండగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంఈఓ ఎల్.బాలునాయక్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కోట శ్రీనివాస్ రావు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..




కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు

# పచ్చి అబద్ధాలు

◆ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి మల్లేశం




**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 04** భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్ముఖి గ్రామంలో బుధవారం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా పండుగకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా బిజెపి శ్రేణులతో కలిసి గ్రామంలో ఆవిష్కరించి. నిరసన ర్యాలీని ఆయన ప్రారంభించారు. పిల్లాయిపల్లి జగత్ పల్లి పెద్దగూడెం, జూలూరు జలాల్పురం భీమనపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం ప్రజలను పూర్తిగా మభ్యపెట్టిందని ఆయన విమర్శించారు.పాలనకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు సంవత్సరం పూర్తవుతున్న ఏ ఒక్క హామీను అమలుపరచకుండా ఇంకా ప్రజలను మభ్యపెడుతూ రోజుకు కొత్త నాటకం ఆడుతున్నారని ఆయన అన్నారు.ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా బిజెపి పార్టీ ఊరుకునేది లేదని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షుడు గుండ్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించగా. నాయకులు మేకల చొక్కా రెడ్డి, కొంతం శంకర్, పల్లెకాడి బసవయ్య,తోటకూర మనీష్, ఆవుల మచ్చేందర్, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షునిగా బెల్లి నాగరాజు యాదవ్ నియామకం



2

## ఫోటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించాలి

### సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం కోశాధికారి భీమిడి మాధవరెడ్డి






**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 04** రాష్ట్రంలో నెలకొన్న ఫోటోగ్రాఫర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర ఫోటోగ్రాఫర్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సంక్షేమ సంఘం కోశాధికారి భీమిడి మాధవరెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా అయిన హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న నూతన కమిటీలకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకున్న కుటుంబ భరోసా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యమై పోరాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు యామల అప్ప రెడ్డి ,జిల్లా అధ్యక్షులు భోగచంద్రశేఖర్ ,ప్రధాన కార్యదర్శి చిల్లా హరి రెడ్డి, కోశాధికారి తుని దశరథ, మండల అధ్యక్షులు దోర్నాల గణేష్ ,ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, కేమవిష్ణుమూర్తి, సహాయ కార్యదర్శి మచర్ల కృష్ణానంద, మాజీ అధ్యక్షుడు గుద్దేటి పాండు, కార్యవర్గ సభ్యులు గోదాసుశేఖర్ సకినాలసిద్దేశ్వర, చెరుపల్లి గణేష్, సభ్యులు రచ్చ వెంకటేష్, చింతల రామకృష్ణ, దోర్నాల రత్నం, పి.బాలలింగం , తదితరులు ఉన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా మందడి లక్ష్మారెడ్డి , ప్రధాన కార్యదర్శి మునుగోటి అంజయ్య ఏకగ్రీవ ఎన్నిక

**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 04** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో బుధవారము టీఎస్ యుటిఎఫ్‌మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మందడి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మునుగోటి అంజయ్య, ఉపాధ్యక్షులు కె .శ్రీధర్ ,కె .సంధ్యారాణి, కోశాధికారి శంభులింగారెడ్డి,కార్యవర్గ సభ్యులుగా కేబీవి మేరీ, కె .మనోహర్, షాహిద్దీన్సీసాబేగం, లలితా కుమారి, జగదీష్, ఆడిట్ కన్వీనర్ నరసయ్య, వాయిస్ ఆఫ్ తెలంగాణ అనురాగ్ కుమార్, మహిళా కన్వీనర్ కమలాదేవి, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాసులు, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ శ్రీహరి, అకాడమిక్ కన్వీనర్ కళావతి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





### యాదవ విద్యావంతుల వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షునిగా

## బెల్లి నాగరాజు యాదవ్ నియామకం





**నల్లగొండ, నవభూమి , డిసెంబర్ 04,** నల్లగొండ జిల్లా యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు యాదవ్ నియమిస్తూ నియామక పత్రాన్ని నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో నియామక పత్రాన్ని అందజేసిన యాదవ లివిద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్. ఈ సందర్భంగా యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకని వెంకట్ యాదవ్ గారు మాట్లాడుతూ యాదవ కులస్తుల కోసం ఎంతో శ్రద్ధతో పనిచేస్తున్న బెల్లి నాగరాజు గారిని జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ముఖ్యంగా గత ఎన్నికలలో యాదవులు ఐక్యత లేకపోవడం వలన ఈ జిల్లాలో చట్టసభలలోకి అడుగుపెట్టలేకపోయారన్న దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క యాదవుడు చైతన్యమై రాజ్యాధికారం దిశగా ప్రయత్నించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం ఉన్నచోట ప్రతి ఒక్క యాదవ సోదరుడు పోటీ చేయాలని దానికి యాదవ విద్యావంతుల వేదిక మద్దతు ఉంటుందన్నారు. నూతనంగా ఎన్నికైన యాదవ విద్యావంతుల జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు యాదవ్ గారు మాట్లాడుతూ యాదవులందరూ చైతన్యం అయినప్పుడు మాత్రమే మనం రాజ్యాధికారం సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం భవన ట్రస్ట్ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, సమన్వయకర్త పల్లెబోయిన కాశీ రాములు యాదవ్ గారు, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొబ్బల గోపాల కృష్ణ యాదవ్ గారు, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరి లక్ష్మీనారాయణ యాదవ్ గారు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్వి యాదవ్ గారు,యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి అల్లి వేణు యాదవ్ గారు, మద్దెపూరి శరత్ చంద్ర, గట్టిగొర్ల సత్యనారాయణ, జిల్లెల వెంకటేశ్వర్లు, నోముల సైదులు, ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, చల్లా కోటేష్ యాదవ్, సైదులు యాదవ్, చంద్రయ్య, అల్లి సతీష్, కుంటిగొర్ల లింగయ్య యాదవ్,గుండెబోయిన సురేష్ యాదవ్,జానపాటి శంకర్ యాదవ్,నోముల క్రాంతి, సింగం రామలింగయ్య, నల్లదాసు శివకుమార్, హరిబాబు, నూర్ మహమ్మద్, నడ్డి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ రైస్‌మిల్లులో విజిలెన్స్ తనిఖీలు





**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 04** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ లో లక్ష్మీ నరసింహ అగ్రో రైస్ మిల్లు విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా విజిలెన్స్ అధికారి ఓ ఎస్ డి అంజయ్య మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ ఆగ్రో రైస్ మిల్ యాజమాన్యం 2023 -24 ప్రభుత్వం రావలసిన 66,690 క్వింటాళ్ల ధాన్యం దీని విలువ సుమారు 17 కోట్ల 60 లక్షల రూపాయలు ఉంటుందని అట్టి ధాన్యాన్ని బియ్యంగా మార్చకుండా రైస్ మిల్లును మూత పెట్టి. అట్టి దాన్యానికి కనీసం ఎలాంటి భద్రతా ఏర్పాట్లు చేయకుండా దాన్ని పూర్తిగా పాడు చేశారని ఆయన తెలిపారు. రైస్ మిల్ మూతపడి రెండు సంవత్సరాల అవుతున్న నేపథ్యంలో ధాన్యం పూర్తిగా రంగు మారడంతో పాటు రైస్ మిల్లులో కోతుల ప్రవేశించి విచ్చలవిడిగా ధాన్యాన్ని కింద పోవడంతో పాటు. వర్షపు నీరు మిల్లులోకి ప్రవేశించి ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని ఆయన తెలిపారు. దీనికి సంబంధించిన ధాన్యం జిల్లా అధికారులు పరిరక్షించే బాధ్యత ఉన్న నిర్లక్ష్యం వహించాలని ఆయన తెలిపారు . పూర్తిగా విచారణ జరిపి సంబంధిత నివేదికను ప్రభుత్వానికి అందించి నష్టపరిహారంతోపాటు చర్యలు తీసుకోవడానికి సిఫారసు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఎమ్మార్వో కమల్ పాషా, ఎస్సై పుల్లయ్య, డిటి బాలమని, ఆర్ ఐ నరసింహారెడ్డి, టెక్నికల్ సిబ్బంది రాములు







యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో విద్యుదుత్పత్తి ప్రాజెక్టు పనులను పరిశీలించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే

## కాంగ్రెస్ పార్టీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా శివనాయక్



**పెన్‌పహాడ్ ప్రతినిధి డిసెంబర్ 4 (నవభూమి)** పెన్ పహాడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భూక్య శివ నాయక్ ఎన్నికైనట్లు పార్టీ అధిష్టానం తెలిపినారు వారు మాట్లాడుతూ ఈరోజు ప్రకటించిన ఫలితాల్లో నేను ఎన్నికైనట్లు తెలిపారు అదేవిధంగా తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మండల యువజన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపినారు సూర్యాపేటమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు సలహా మేరకు మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆదేశాల మేరకు నడుచుకుంటానని ఆయన తెలిపినారు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాపై ఉంచిన నమ్మకాన్ని నాకు ఓటు వేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అదేవిధంగా అందరికీ అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేస్తానని అందరి సలహా మేరకు పార్టీ అభివృద్ధి కార్యక్రమం లో పాలు పంచుకుంటూ యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేస్తానని ఆయన అన్నారు

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 15వ రోజు మహాఅన్న ప్రసాద వితరణలో ఎమ్మెల్యే బత్తుల





**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 4:-**మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో 15 వ రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ను బుధవారం అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించారు. సుమారు 2,000 మంది అయ్యప్ప స్వాములు, శివస్వాములు ఆంజనేయ స్వాములు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు. మహా అన్న ప్రసాద కార్యక్రమంలో రైస్ మిల్లర్ల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రముఖ మిల్లర్లు బండారు కుశలయ్య గుడిపాటి నవీన్, గంట సంతోష్ రెడ్డి, నేతాజీ కూరగాయల మార్కెట్ వారి సహకారంతో నిర్వహించబడుతుంది. కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వరరావు, 25 వ వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జ్ గోదల జానకిరామ్రెడ్డి, సుబ్బారెడ్డి, గుండా నాగరాజు, మారుతి వెంకట్ రెడ్డి, లవప్రసాద్, నగేష్, మిత్ర, నరసింహారావు, హరీష్, నవీన్,మోహన్ రెడ్డి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## వాడపల్లి చెక్ పోస్టుపై ఏసీబీ దాడులు: చెక్ పోస్టులో 2 గంటలు సోదా




**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 4:-** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని అంతరాష్ట్ర సరిహద్దులోని తెలంగాణ రాష్ట్ర వాడపల్లి చెక్ పోస్టుపై బుధవారం ఏసీబీ అధికారులు దాడి చేశారు. సుమారు 20 మంది ఏసీబీ అధికారులు చెక్ పోస్టుపై దాడి చేసి రికార్డులను తనిఖీ చేశారు. సుమారు 2గంటలపాటు జరిగిన తనిఖీల్లో లెక్కల్లో చూపని నగదుతోపాటు పలు అక్రమాలు దాడుల్లో బయటపడినట్లు తెలిసింది. రూ.86,600లు నగదను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఎవరైనా లంచం అడిగినట్లయితే ఎసిబి టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబరు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు.

### ఉపాధ్యాయుల మద్దతు కోరిన వరంగల్,ఖమ్మం,నల్గొండ టీచర్ ఎమ్మెల్సీగా

## పోటీచేస్తున్న స్వతంత్ర అభ్యర్థి జంగిటి కైలాసం



**పెన్‌పహాడ్ డిసెంబర్ 4 ( నవభూమి)** వరంగల్ - ఖమ్మం - నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ గా పోటీచేస్తున్న స్వతంత్ర అభ్యర్థి జంగిటి కైలాసం, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి), లచ్చుమల్ల వెంకన్న(ఎల్.వి)తో కలిసి పెనుపహాడ్ మండల కేంద్రం లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి సూర్యాపేట జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మద్దతు కోరడం జరిగింది. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి జె.కైలాసం గారు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించి జూన్ నెలలో పదవి విరమణ చేయడం జరిగింది. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల ఉదాసీన వైఖరి కారణంగా గత ప్రభుత్వం హుటాహుటిన 317 జీ ఓ ని తీసుకొని వచ్చి ఉద్యోగ ఉపాధ్యాయులను ఉమ్మడి జిల్లాలోని అన్ని జిల్లాలకు బదిలీ చేయడం జరిగింది.దీని కారణంగా ఎంతో మంది ఉద్యోగ ఉపాధ్యాయులు తమ స్థానికత కోల్పోయి పక్క జిల్లాలో ఉద్యోగం చేస్తున్నారు. వాళ్ళు పడుతున్న ఇబ్బందులని చూసి మనసు చలించి రాబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయడానికి మీ ముందుకు రావడం జరిగింది. దాదాపు 40 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పని చేసి అనేక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడం జరిగింది.ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న పార్టీ ప్రభుత్వం లోకి రాగానే 317 జీ ఓ ని రద్దు చేస్తామని ఎన్నికల హామీగా ఇచ్చి దీనిపై సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. సబ్ కమిటీ దాదాపు 8 నెలలు తర్జన భర్జనలు పడి కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్టు గత ప్రభుత్వం అమలు చేసిన భార్య భర్తల బదిలీలు, అంతర జిల్లా బదిలీలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొంటూ వెంటనే 317 ని సవరించి స్థానికత ఆధారంగా ఉద్యోగ, ఉపాధ్యాయులను బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. %లా=జ% కమిటీ వేసి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ నివేదిక తీసుకోక పోవడం శోచనీయం.కావున వెంటనే %లా=జ% నివేదిక తెప్పించుకొని అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీరు మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించినట్లైతే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్,హైదరాబాద్ జిల్లా బాధ్యులు సి.హెచ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

### ప్రభుత్వ గురుకులాలు,హాస్టల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచకున్నా,

## పౌష్టికాహారమందించకున్నా కఠిన చర్యలు

### ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్





**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 4:-** పౌష్టికాహారం అందించకున్నా , పరిశుభ్రంగా లేకున్నా క్షమించేది లేదని వెంటనే చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్ని విభాగాల అధికారులు, గురుకులాల ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డెన్స్ తో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ గురుకులాలు, కస్తుర్బగాంధీ బాలికల విద్యాలయాల్లో, ప్రభుత్వ ఎస్సి? ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్స్ పై ప్రత్యేక పరిశీలన చేయాలని దానికోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించకపోయిన, పరిసరాలు శుభ్రంగా లేకపోయిన నిర్వాహకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు పాఠ్యపుస్తకాల విషయంలో శ్రద్ధ చూపాలని కోరారు.సమావేశంలో సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు ఎన్.హరిబాబు, సురేష్, జవహర్, ఎంపీడీఓలు శారద, రమేష్, కరుణాకర్, మైనార్టీ గురుకులాల రీజినల్ కో ఆర్డినేటర్ పాండుగౌడ్, సంధ్య, ఎస్సిడబ్లూఓ వెంకటకృష్ణ, ఎంఈఒలు ఎల్.బాలు, బాలాజీనాయక్, ఎంపీఒలు, 40 గురుకులాల, హాస్టల్స్ ప్రిన్సిపాల్స్, వార్డెన్లు, మదరసా బాధ్యులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- ప్రజాసమస్యలు గాలికి వదిలి రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాట
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వీరయ్య




**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ డిసెంబర్ 4:-** ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాలకు పాకులాడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య ఆరోపించారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం నందిపాడు బృందావన్ గార్డెన్స్ లో సిపిఎం నల్లగొండ జిల్లా మహాసభ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాడని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు మూసి, హైడ్రా తెర పైకి తీసుకొచ్చారని విమర్శించారు. ప్రభుత్వాల విధానాలను ఎండగట్టేందుకు క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. ఉద్యమాలతోనే పార్టీ నిర్మాణం బలోపేతం అవుతుందని చెప్పారు. ప్రజల ప్రతి సమస్యపై పార్టీ స్పందిస్తుందని ఆ విధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యకర్తలు నిబద్ధతతో పని చేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. అనంతరం 41 మందితో కమిటీని నియమించారు. సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, కందాల ప్రమీల, డబ్బికార్ మల్లేష్, సయ్యద్ హాషం, బండ శ్రీశైలం, పాలడగు నాగార్జున, పి.ప్రభావతి, లక్ష్మీ నారాయణ, కూన్రెడ్డి నాగిరెడ్డి, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్ పాల్గొన్నారు.